https://vijayamdaily.com

# విజయం


అక్షర సమరానికి నాంది..

పేజీలు : 07

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం / ఆగస్టు 27/ 2022

https://vijayamdaily.com



## విభజన హామీలు... ఏమయ్యాయి?



- కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ సంగతి తేల్చండి!
- తెలంగాణ రైల్వే ప్రాజెక్టులపై కేంద్రం మొండి వైఖరి
- రైల్వే బడ్జెట్లో తెలంగాణాకు కేటాయింపులేవి?
- తెలంగాణను పట్టించుకోరా?
- మా ఓపికను పరీక్షించవద్దు!
- 74వ రైల్వే జోన్ వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సమావేశంలో టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు కేంద్రంపై మండిపాటు

**హైదరాబాద్ / ఖమ్మం, ఆగస్టు 26:** విభజన హామీలు నెరవేర్చడంలో కేంద్రం అనుసరిస్తున్న మొండి వైఖరి పట్ల టీఆర్ఎస్ లోక్ సభా పక్షవేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు . శుక్రవారం



సికింద్రాబబాద్ లోని రైల్వే అఫీసర్స్ క్లబ్ లో దక్షిణ మధ్య రైల్వే చీఫ్ జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ అధ్యక్షతన జరిగిన 74 వ రైల్వే జోనల్ వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సమావేశంలో ఎంపీ నామ రైల్వేకు సంబంధించిన విభజన హామిలు , ఇతర ప్రధాన సమస్యలపై కేంద్రాన్ని నిగ్గ దీశారు . విభజన హామీలు నెరవేర్చకుండా కేంద్రం తెలంగాణ పట్ల తీవ్ర వివక్షత ప్రదర్శిస్తుందని ధ్వజమెత్తారు . కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయకుండా తెలంగాణ ప్రజల ఓపికను పరీక్షిస్తుందన్నారు . ఐటీఐఆర్ మాదిరిగానే కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి కూడా మంగళం పాడుతుందన్నారు . తెలంగాణకు న్యాయబద్ధంగా దక్కాల్సిన రైల్వే ప్రాజెక్టుల విషయంలో తీవ్ర అలసత్వాన్ని చూపుతుందన్నారు . రాష్ట్ర విభజన సందర్భంగా కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి , తెలంగాణ బిడ్డలకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఇచ్చిన హామిని కేంద్రం బుట్టదాఖలు చేయడం పట్ల నామ

- మిగతా 7లో



## సర్వం సిద్ధమైన సర్కార్ మెడికల్ కళాశాల

- నిర్మాణ పనులు పూర్తి
- ఈ ఏడాది నుండే తరగతులు నిర్వహణకు ఏర్పాట్లు
- అతి త్వరలో 150 సీట్లతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మెడికల్ కళాశాలలో తరగతులు..
- ఫలించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా యువత సుధీర్ఘ కల..
- జిల్లా ప్రజల తరుపున సీఎం కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి పువ్వాడ
- అతి త్వరలో మంత్రులు కేటీఆర్,తన్నీరు హారీష్ రావు చేతుల మీదగా ప్రారంభం

**ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 26(విజయంన్యూస్):** ఉమ్మడి ఖమ్మం జిల్లా జిల్లా ప్రజలకు, మెడిసిన చదవాలనుకునే నిరుపేద యువతి యువకులకు శుభవార్త.. ఎన్నో రోజుల కల నెరవేరే సమయం అసన్నమైంది.. కాదు.. అంతా సిద్ధమైంది.. తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన మెడికల్ కళాశాల నిర్మాణ పనులు పూర్తైయ్యాయి.. ఈ ఏడాది నుంచే తరగతులను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వీయ పర్యవేక్షణలో మెడికల్ కళాశాల నిర్మాణ పనులు షర వేగంగా జరుగుతున్నాయి.. అతికొద్ది రోజుల్లోనే భద్రాద్రికొత్తగూడెం జిల్లా మెడికల్ కళాశాలలో 150 సీట్లు భర్తి చేసి తరగతులను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అతి త్వరలోనే రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్, వైద్యశాఖ మంత్రి తన్నీరు హారీష్ రావు చేతుల మీదగా ప్రారంభించే అవకాశం ఉంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మెడిసిన్

- మిగతా 2లో

## పునాదుల్లోనే... పురిటి నొప్పులు



- నిధులు లేక నిలిచిపోయిన రెండు పడకల ఇళ్ల నిర్మాణాలు...
- గుడిసెలోనే కాలం వెళ్లదీస్తున్న పేదలు..

➤ వివరాలు 05లో..

## రేపు కానిస్టేబుళ్ల ప్రిలిమినరీ రాతపరీక్ష

- పకడ్బందీ బందోబస్తు ఏర్పాట్లు చేసిన పోలీసులు
- ఖమ్మం జిల్లాలో 105 పరీక్షా కేంద్రాలలో 39,551 మంది అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్



**ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 26(విజయంన్యూస్):** టీఎస్ఎల్పీఆర్బీ, జేఎన్టీయు హెచ్ ఆధ్వర్యంలో ఆగస్టు 28 తేదీన నిర్వహించనున్న కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రాథమిక రాత పరీక్షకు పకడ్బందీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 105 పరీక్షా కేంద్రాలలో 39,551 మంది అభ్యర్థులు కానిస్టేబుళ్ళ ఆర్హత రాత పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఇందులో ఖమ్మం నగరం, పరిసరాల

- మిగతా 2లో

Vijayam TV

జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను

వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున్న మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు ఆసక్తి కలిగిన వారు మీ రిజమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.

విజయం టివి తెలుగు న్యూస్ చానల్

కేవలం రూ.299/- లకే
పుట్టినరోజు శుభాకాంక్షల యాడ్
మీరు.. మీ స్నేహితులు.. బంధవులు.. చిన్నారులు
పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలనుకుంటున్నారా..
అయితే మీకోరిక తీర్చేందుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం చేసేందుకు
విజయం తెలుగు దిన పత్రిక సిద్దంగా ఉంది.
కేవలం రూ.299 లకే 4X6 సైజులో పుట్టిన రోజు ప్రకటన ప్రచురిస్తాం
ఎందుకు ఆలస్యం.. వివరాలకు సంప్రదించడి
8309315365

విలేకర్లు కావలెను
విజయం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్, ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం నేలకొండపల్లి, రఘునాధపాలెం, కొణిజర్ల, మధిర, చింతకాని, బోనకల్, ముదిగొండ, ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# రేపు కానిస్టేబుళ్ల ప్రిలిమినరీ రాతపరీక్ష

(మొదటి పేజీ తరువాయి)

పరిధిలోని 89 పరిక్ష కేంద్రాలలో 31,415 మంది అభ్యర్థులు, అదేవిధంగా సత్తుపల్లిలోని 16 పరిక్ష కేంద్రాలలో 8,136 మంది అభ్యర్థులు పరిక్ష వ్రాయనున్నారని తెలిపారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు జిల్లా రీజినల్ కో-ఆర్డినేటర్లు పూర్తి చేశారని తెలిపారు. రాత పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు బయోమెట్రిక్ విధానం ద్వారా వేలి ముద్రలు తీసుకోనే విధంగా సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, రాత పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సమయానికి ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి రావల్సి వుంటుందని, పరీక్షకు సంబంధించి నియమ నిబంధనలు హాల్ టికెట్లో పొందుపరిచి వుంటాయని, పరీక్ష గదిలోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులతో ఇతర వస్తువులను అనుమతించరని తెలిపారు. పరీక్షకు సంబంధించిన నిబంధనలు పూర్తిగా పారదర్శకంగా అమలవుతుందని స్పష్టం చేశారు. ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పే వారిని నమ్మరాదని, అలాంటి వ్యక్తులు ఏవరైనా తారసపడితే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

**పరిక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

కానిస్టేబుల్ ఉద్యోగాల ఎంపికలో భాగంగా నిర్వహిస్తున్న ప్రిలిమినరీ వ్రాత పరిక్షల సందర్భంగా అయా పరిక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో మొత్తం 105 పరీక్షా కేంద్రాల వద్ద ఈ ఆంక్షలు అమలుల్లో వున్నందున ఆగష్టు 28 న ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 5:00 వరకు పరిక్ష కేంద్రాల సమీపంలో 500 అడుగుల లోపు ఎలాంటి సభలు, ర్యాలీలకు, సమావేశాలు నిర్వహించరాదని సూచించారు. నిషేధం వున్న నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని సూచించారు. ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు.



# సర్వం సిద్ధమైన సర్కార్ మెడికల్ కళాశాల

(మొదటి పేజీ తరువాయి)

చదువుకోవాలని ఆసక్తి కనబర్చే యువతియవకులు అత్యధికంగా ఉన్నారు. మెడిసిన్ చదువుల కోసం లక్షలు ఖర్చు చేసి ప్రైవేట్ కళాశాలలో ఇతర దేశాల్లో చదువుకుంటున్నారు. ఈ క్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి మెడిసిన్ కళాశాల మంజూరు కోసం ప్రజలు, యువకుల నుంచి డిమాండ్ పెరిగింది. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటైన నాటి నుంచి నేటి వరకు ఆ నినాదం యువతలో పెరిగిపోయింది. అయితే గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన తుమ్మల నాగేశ్వరరావు మెడికల్ కళాశాల కోసం ప్రభుత్వం ముందు చర్చించారు. అనుమతుల కోసం అన్ని సిద్ధమైయ్యే సమయంలో ఎన్నికలు రావడం, ఆ మెడికల్ కళాశాల మంజూరు సంగతి కథ కంచికి చేరింది. దీంతో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ముందు కూడా యువతియువకులు మెడికల్ కళాశాల మంజూరు పై చర్చకు తీసుకొచ్చారు. ఈ క్రమంలో కొంత ఆరోపణలు కూడా వచ్చాయి. మమత కళాశాల ఉండటం వల్ల నూతన కళాశాల మంజూరుకు అడ్డు పడుతున్నారని పలు పార్టీల నాయకులు మంత్రి పువ్వాడపై విమ్మర్శులు చేశారు. దీంతో చాలేంజ్‌గా తీసుకున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, సీఎం కేసీఆర్ తో చర్చించి మెడికల్ కళాశాల మంజూరు చేయించడంలో సఫలమైయ్యారు. ఆగమేఘాల మీద జీవో జారీచేశారు. కాగా అంతే స్పీడుగా కళాశాల ఏర్పాటు నిర్మాణ పనులు కూడా జరుగుతున్నాయి. జీవో వచ్చి రెండు నెలల సమయం కూడా పూర్తి కాకుండా మెడికల్ కళాశాల నిర్మాణ పనులు వేగవంతంగా





జరుగుతున్నాయి. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వీయ పర్యవేక్షణలో ఈ పనులన్ని జరుగుతుండటం విశేషం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మొదటి విడతలో మెడికల్ కళాశాల మంజూరు అయిన నేపథ్యంలో ఆయా కళాశాల నిర్మాణ పనులు పూర్తి చేసుకుంది.




ముఖ్యమంత్రి కేసీఅర్ అభీష్టం మేరకు జిల్లాల్లో మెడికల్ కాలేజీల ఏర్పాటుకు నేషనల్ మెడికల్ కమిషన్ ఇప్పటికే ఆమోదం తెలిపింది. కొత్తగూడెం మెడికల్ కాలేజీలో 150 సీట్లతో వైద్య విద్యను సామాన్యులకు మరింత చేరువ చేసింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.దీంతో ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభమయ్యేందుకు మార్గం సుగమం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలకు రెండు మెడికల్ కళాశాలలు మంజూరు కాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కళాశాల భవనం, ఇతర సముదాయాలు పూర్తి చేసుకున్నారు. నిబంధనల మేరకు కాలేజీకి అవసరమైన మౌలిక సౌకర్యాలు, లాబొరేటరీ, లైబ్రరీ, హాస్టల్స్, సౌకర్యాలు, ఫ్యాకల్టీ, అనుభవం, పబ్లికేషన్స్, హాస్టల్ భవనం, నర్సింగ్ అండ్ పారా మెడికల్ సిబ్బంది వంటి సౌకర్యాలను ది మెడికల్ అసెస్‌మెంట్ అండ్ రేటింగ్ బోర్డు (ఎంఏఆర్‌బీ) పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసింది. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వీయ పర్యవేక్షణలో పూర్తి స్థాయిలో కళాశాలలకు, విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను అధికారులు సమకూర్చారు. మెడికల్ కళాశాల నిర్మాణ పనులలో కృషి చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్, జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు మెడికల్ కళాశాల ఇస్తానని ఇచ్చిన హామీ మేరకు సీఎం కేసీఆర్ గారు చేసి నిరూపించారని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు.గిరిజనులు అత్యధికంగా ఉన్న కొత్తగూడెం జిల్లాకు సైతం మెడికల్ కళాశాల మంజూరు చేసి సామాన్యులకు కూడా వైద్య విద్యను అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుకి జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# న్యాయవాదులపై దాడులు ఖండించాల్సిందే

## ఐఎల్ఏ రాష్ట్ర అధ్యక్షులు పోట్ల మాధవరావు - ఖమ్మం కోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల సంఘం ధర్నా

**ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 26(విజయంన్యూస్):** ఇటీవల కాలంలో న్యాయవాదులపై జరుగుతున్న దాడులను ఖండించాల్సిందేనని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) రాష్ట్ర అధ్యక్షులు పోట్ల మాధవరావు అభిప్రాయపడ్డారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని



కోరుతూ అఖిలభారత న్యాయవాదుల సంఘం (ఏఐఎల్ యు) ఆధ్వర్యంలో ఖమ్మం కోర్టు ఎదురుగా చేపట్టిన రెండు రోజుల రిలే నిరాహార దీక్ష సందర్భంగా రెండవ రోజు ఆయన పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. నెల రోజుల వ్యవధిలోనే ముగ్గురు న్యాయవాదులపై దాడిలు జరిగాయి అంటే ప్రస్తుతం పరిస్థితి ఏ విధంగా ఉందో అంచనా వేయొచ్చు అన్నారు. సీనియర్ న్యాయవాదులను సలహా తీసుకొని ఒక ముసాయిదాను ఏర్పాటు చేసి కేంద్ర రాష్ట్రా ప్రభుత్వాలకు పంపించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఏ న్యాయవాది ఎవరికి వ్యతిరేకంగా వాదించాడని కేవలం తన యొక్క కక్షిదారుని రక్షించడానికి మాత్రమే వాదిస్తాడు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. న్యాయవాదులపై దాడి జరిగితే న్యాయవ్యవస్థకేర్పడుతుందని కనుక ప్రజలందరూ ముతకంఠంతో ఈ దాడులను వ్యతిరేకించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఐఏఎల్ ఖమ్మం జిల్లా కన్వీనర్ ఓరుగంటి శేషగిరిరావు మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదుల్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. న్యాయవాద వృత్తిలోకి వచ్చిన యువత



నిరుత్సాహానికి, నిస్తేజానికి గురికాకుండా ఉండాలంటే ఐదు సంవత్సరాల పాటు నెలకు పదివేల చొప్పున గౌరవ వేతనం ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. లేనిపక్షంలో న్యాయవ్యవస్థలో నూతన ఆవిష్కరణలు కనుమరుగైతాయని. ఆయన అభిప్రాయం చేశారు. ఎందరో న్యాయ వాదులు నేటికీ అద్దె ఇళ్లలోనే జీవితాన్ని వెల్లదీస్తున్నారని కోట్ల రూపాయల వెచ్చించి నిర్మించిన రాజీవ్ గృహకల్ప లాంటి నిర్మాణాలు ఎవరికీ పనికి రాకుండా పోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాజీవ్ గృహకల్పను న్యాయవాదులకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. దీక్షలకు సంఘీభావం తెలిపిన వారిలో ఐఏఎల్కో కన్వీనర్లు షేక్ లతీఫ్, కటుకోజు ఉమామహేశ్వర రావు, తోట రామాంజనేయులు,జాగర్లమూడి రంజిత్ కుమార్, నాయకులు రామానుజం మహేష్, చిరపంగి విశ్వా తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజె కృషివల్లనే జర్నలిస్టుల ఇండ్ల స్థలాల తీర్పు

### సీఎం కేసీఆర్, అల్లం చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన జర్నలిస్టులు

### ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలన్న ఆకుతోట ఆదినారాయణ

**ఖమ్మం, ఆగస్టు 26(విజయంన్యూస్):** ఏళ్లతరబడి పెండింగ్ లో ఉన్న జర్నలిస్ట్ల ఇళ్ల స్థలాల సమస్యను తెలంగాణ ప్రభుత్వం, టీయూడబ్ల్యూజే నాయకత్వం చేసిన కృషివల్లే సుప్రీంకోర్టు జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పేర్కొన్నారు. ఖమ్మంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా సీఎం కేసీఆర్, ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణకు, యూనియన్ గౌరవ సలహాదారు ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి జర్నలిస్ట లు అభినందనలు తెలిపారు. సుప్రీంకోర్టులో ఉన్న కేసును ఎలాగైతే పరిష్కారం చేశారో ఆ విధంగానే జిల్లాలో ఉన్న అర్హులైన ప్రతి జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎలాగైతే ముందుండి ఉద్యమం నడిపారో ఆ విధంగానే అల్లం నారాయణ, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ లు సీఎం కేసీఆర్ చొరవతో సుప్రీంకోర్టు ధర్మాసనం ముందు జర్నలిస్టుల ఇండ్ల స్థలాల ఆవశ్యకతను తెలియజేశారని అన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు రాష్ట్ర నాయ



కత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూయజే (టీజేఎఫ్) ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాజు, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా నాయకులు చిర్రా రవి, కొత్త యాకేశ్, శెట్టి రజినీకాంత్, గుద్దేటి రమేష్, మందడపు రమణ, అమరవరపు కోటేశ్వరరావు, కెవి, ముత్యాల కోటేశ్వరరావు, సంతోష్, కొరకొప్పుల రాంబాబు, కంచర్ల శ్రీనివాస్, చక్రవర్తి, తిరుపతిరావు, గోపి, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వీఆర్ఏల నిరవధిక సమ్మె

### తమ డిమాండ్లను పరిష్కరించాలని కలెక్టరేట్ ముట్టడి : వందలాది మందితో భారీ ర్యాలీ



**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 26(విజయంన్యూస్):** నగరంలో ధర్నా చౌక్ ప్రాంతంలో తమ న్యాయబద్ధమేనా డిమాండ్లను పరిష్కరించాలని 48గంటల పాటు వీఆర్ఏలు నిరవధిక సమ్మెను కొనసాగించి వందలాది మందితో భారీ ర్యాలీగా కలెక్టరేట్ ముట్టడించారు. అనంతరం వీఆర్ఏ జేఏసీ ఖమ్మం జిల్లా చైర్మన్ షేక్ అజీజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన హామీలను ఇంతవరకు నేరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ఏ పే-స్కేల్ జి.వో. వెంటనే విడుదల చేసి 55 సంల వయస్సు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇచ్చి వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కుడా వర్తించేలా చెయ్యాలని అర్హత కలిగిన వీఆర్ఏ లకు ప్రమోషన్స్ ఇవ్వాలని కోరుతూ ధర్నా చౌక్ నుంచి ఇల్లందు క్రాస్ రోడ్డు మరియు జెడ్పీ సెంటర్ వరకు భారీగా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల జెఎసి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చల్లా. లింగరాజు, ఖమ్మం జిల్లా వీఆర్ఏ జెఎసి కన్వీనర్ అన్వర్ పాషా, వందనం జానీ, వెంకటేశ్వర్లు, సుదర్శన్, చాంద్ భాయ్, జానీ, శీను, మహేష్, సుహాను, సంపత్, జ్యోతిబాసు, నాగేశ్వరావు, రాందాసు, శీను, పుల్లారావు, బాబా, బాలసూరి వివిధ మండల అధ్యక్షులు, కార్యదర్శులు ఖమ్మం జిల్లా వీఆర్ఏ లు అధిక సంఖ్యలో రావడం జరిగింది. ఈ నిరవధిక సమ్మెకు సంఘీభావం కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ కేవీపీఎస్ నాయకులు తెలిపారు.

# వినాయక చవతి వేడుకకు పోలీసు అనుమతి తప్పనిసరి

### - ఎస్ఐ వరాల శ్రీనివాస్

**తిరుమలాయపాలెం, ఆగస్టు 26 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వినాయక చవితి పండుగను



నిర్వహించుకునే కమిటీ వారు మైక్ పర్మిషన్ ను ఖమ్మం రూరల్ ఏసిపి కార్యాలయం నందు అనుమతి తీసుకోవాలి ,మండపం ఏర్పాటు చేసే స్థలం, నిమజ్జనం చేసే ప్రదేశం ముందస్తుగా తెలియజేయాలని యస్ ఐ వరాల శ్రీనివాస్ తెలిపారు ఈనెల 31న జరిగే వినాయక చవితి ఉత్సవాల వేడుకలకు తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గణేష్ మండపాల ఏర్పాటు డీజే మైక్ పర్మిషన్ కోసం తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ నందు ముందస్తుగానే దరఖాస్తు చేయాలని తిరుమలాయపాలెం మండలంలోని ఆయా గ్రామాల్లో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసే గణేష్ ఉత్సవ కమిటీ ముందుగా మైక్ పర్మిషన్ కొరకు ఏ ప్రదేశంలో ఏర్పాటు చేస్తున్నారు, స్థల వివరాలు, కమిటీ మెంబర్ ల పేర్లు, ఫోన్ నంబర్లు,ఎక్కడ నిమజ్జనం చేస్తున్నారో వాటి వివరాలతో పోలీసు శాఖకు ముందస్తుగా దరఖాస్తు చేసుకోవాలనీ పరిమిషను లేనియెడల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడునని అన్నారు

# పలు కుటుంబాలను పరామర్శించిన బిఎస్పి జిల్లా అధ్యక్షులు అల్లిక వెంకటేశ్వర్లు

**తిరుమలాయపాలెం, ఆగస్టు 26 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం గోపాయిగూడెం గ్రామంలో పేదింటి వృద్ధురాలైన బుర్రి నర్సమ్మని పరామర్శించి బాగోగులు తెలుసుకొని కొంత నగదను విరాళంగా అందించి వచ్చే



సంక్రాంతిలోపు తనకి ఒక రేకుల షెడ్డు తో కూడిన ఇంటిని కట్టిస్తానని హామీ ఇచ్చారు మండల కేంద్రంలోని గతంలో స్వేరో నెట్వర్క్ లో మండల అధ్యక్షుడుగా పనిచేసిన ఇతనికి కొన్ని రోజుల క్రితం పక్షవాతానికి గురై ఉన్న నూక తోట్టి సాల్మన్ రాజు దగ్గరకెళ్ళి పరామర్శించి బాగోగులు తెలుసుకొని పండ్లు ,బ్రెడ్, అందించి త్వరగా ఆరోగ్యంగా కోలుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎన్నబోయిన రమేష్, ఖమ్మం జిల్లా సేఫ్ సొసైటీ ప్రెసిడెంట్ వి.వి.రమన్, ప్రధాన కార్యదర్శి ఐలపొంగు వెంకన్న, కొలిచాలం శ్రీనివాసు, బొడ్డు బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# పోలెపొంగు లక్ష్మి చిత్రపటానికి బిఎస్పీ నేతల నివాళి

**తిరుమలాయపాలెం, ఆగస్టు 26 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు అల్లిక వెంకటేశ్వర్లు శుక్రవారం నిర్వహించిన పోలెపొంగు లక్ష్మి సంతాప సభ,దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా,చావావేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ నిరక్షరాస్యులై,కష్టాన్ని నమ్ముకున్న లక్ష్మి పురుషులతో పోటీపడి శ్రామిక మహిళల ఉన్నతికి, బానిసత్వం నుంచి విముక్తి కైపోరాడిందన్నారు అనంతరం ఆమె కుమారులు టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పోలెపొంగు రామచంద్రు,బిఎస్పీ మండల అధ్యక్షుడు



పోలేపొంగు మాల్సూరుని ఓదార్చారు టిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న, బీరోలు సొసైటీ డైరెక్టర్ కేశరాజు శ్రీలత,సర్పంచ్ బోడ మంచా నాయక్, ఎంపిటిసి గుగ్గిళ్ళ అంబేద్కర్,పోలేపొంగు వెంకటేశ్వర్లు,బిఎస్పీ మండల కన్వీనర్ వెన్నబోయిన రమేష్,కోకన్వీనర్ కొలిచలం శ్రీను,నాయకులు రమణ, అయిలపొంగు వెంకన్న,బోడ్డు బాబురావు,పోలేపొంగు నాగరాజు, శ్రీకాంత్, నల్లగట్టు శంకర్ పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న

# ఖమ్మం బిల్డర్స్ అసోసియేషన్

### వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**బూర్గంపహాడ్, ఆగష్టు 26(విజయం న్యూస్):** ఇటీవల వచ్చిన గోదారి వరదలు సర్వం కోల్పోయిన బూర్గంపాడు మండలంలోని వరద బాధితులకు తమ వంతు సాయంగా ఖమ్మం బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యవసర సరుకులు అందజేశారు. మండలంలోని చింతకుంట, మోతే, నాగినేనిప్రోలు ఎస్సీ కాలనీ ఒక వీధి వాసులకు నిత్యవసర సరుకులు సుమారు 170 మందికి అందజేశారు. అలాగే భద్రాచలంలోని ఏఎంసీ కాలనీలో ఉన్న వరద బాధితులకు సుమారు వందమందికి నిత్యవసర వరకు సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తుంపాల కృష్ణమోహన్, కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి నాగేశ్వరావు పోలినేని శ్రీనివాసరావు, తంగెళ్లపల్లి శ్రీనివాస రావు, ఐటిసి గుర్తింపు సంఘం టిఎన్టియుసి చైర్మన్ గల్లా నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ

**బూర్గంపహాడ్, ఆగష్టు 26(విజయం న్యూస్):** ఐటిసి అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర సారపాక వారి ఆధ్వర్యంలో స్థానిక సారపాక గాంధీనగర్ కు చెందిన 5 మంది పేద విద్యార్థునిలకు సైకిల్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోరోటరీ అధ్యక్షులు టీఎస్ భాస్కరరావు మాట్లాడుతూ



రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర వారు బాలికల ఉన్నతకి చేస్తున్న సేవలు గురించి అందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, హరి నారాయణ్ , షేక్ బాషా, గోవిందరావు, బసప్ప రమేష్, రోట్రాక్టర్స్ ఖాదర్ వలీ, వెన్సస్ లాస్, మన్మధరావు, నీలి మురళి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా జయంతి వేడుకలు

**తల్లాడ ఆగస్టు 26 విజయం న్యూస్:** తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు దగ్గుల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మదర్ థెరిస్సా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. అధ్యక్షులు మాట్లాడుతూ మదర్ తెరిస్సా ఆమె మన దేశంలో పుట్టక పోయినా నిస్వార్ధంగా సేవ చేసుకుంటూ కుష్టి రోగులకు స్వయంగా సేవ చేసి సేవకు నిదర్శ నంగా ఆమెకి గవర్న మెంట్ నోబుల్ బహు మతి ఇవ్వటం జరిగింది అన్నారు.



మా లయన్స్ క్లబ్ సభ్యులు ఆమె లాగనే సేవ చేస్తూ వారు చూపిన మార్గంలో నడవాలని కోరుచున్నాను అన్నారు. ఆర్ సి ధారా శ్రీనివాసరావు మాట్లాడుతూ సేవకు నిదర్శనం మదర్ తెరిసా ఆమె చూపిన బాటలో నడవాలని కోరుచున్నాను అన్నారు.

ఈ కార్యక్రమంలో డిస్టిక్ క్యాబినెట్ జాయింట్ ట్రెజరర్ కర్నాటి లక్ష్మారెడ్డి, జవాజి నగేష్, డిసి మిట్టపల్లి నరసింహా రావు, డిసి పులబాల వెంకటేశ్వర్లు, ట్రెజరర్ అనిమోలు సర్వేశ్వరరావు, జి ఈ టి కోఆర్డినేటర్ ఎర్రి నరసింహారావు, గుంటిపల్లి వెంకటయ్య, కేతేపల్లి భాస్కరరావు, గుండా జనార్ధన్, సేలం వెంకటరెడ్డి, గొడుగునూరు సీతారామిరెడ్డి, తాటికొండ శ్రీనివాసాచారి,కటికి శ్రీకాంత్ మొదలగు వారు పాల్గొన్నారు.





# పేదోళ్లకు సంజీవినిగా సీఎం రిలీఫ్ ఫండ్

- వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్
- సీఎం కెసిఆర్ పాలనలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం
- పలు బాధిత కుటుంబాలకు పరామర్శ, ఆర్థిక సహాయం

**కారేపల్లి ఆగస్టు26 (విజయం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రాణపాయ స్థితిలో ఉన్న నిరుపేదల ప్రాణాలను కాపాడేందు కోసం తెలంగాణ సర్కార్ ఎంతగానో కృషి చేస్తుందని వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ అన్నారు. కారేపల్లి వై ఎస్ ఎన్ గార్డెన్ నందు శుక్రవారం మండల పరిధిలోని 9మంది లబ్ధిదారులకు రూ.2,79,000 విలువ చేసే సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ ఆర్థిక స్థోమతలేని వివిధ అనారోగ్యాలతో భాద పడుతూ వైద్య సేవలకు నోచుకోని నిరుపేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కార్పొరేట్ వైద్యం అందించి ప్రాణాలను కాపాడాలని కెసిఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. పేదల పక్షపాతిగా సిఎం నిలిచారని, నిరుపేదలకు చేయూతనిందిస్తూ వారి కుటుంబాల్లో వెలుగులు నింపడమే తెలంగాణ ప్రభుత్వం ధ్యేయమన్నారు. ఆపథలో ఉన్న వారిని ఆదుకోవడమే ప్రథమ కర్తవ్యంగా భావిస్తూ పేదలకు సంపూర్ణ ఆరోగ్యం అందించేందకై ఖరీదైన వైద్య సేవలు అందిస్తున్న ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. అనంతరం సూర్యతండాకు చెందిన బాణోత్ రాందన్ ఇటీవల యాక్సిడెంట్లో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడంతో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. బాదవత్ చంద్రు ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు. మాలోత్ హున్య ఇటీవల ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. అప్పయ్యగూడెం పంచాయతీ బిక్యా తండాకు చెందిన గుగులోత్ పవన్ ఇటీవల ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయాలవ్వడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. వాంకుడొత్ కమ్లి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించడం జరిగింది. వాంకుడొత్ రాములు ఇటీవల ద్విచక్ర వాహనం ప్రమాదానికి



గురవడంతో ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాంబాబు అజ్మీర వీరన్నలు, వైరా నియోజవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ,ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ ధారవత్ మంగిలాల్, రైతుబంధు మండల కన్వీనర్ గుగులోత్ శ్రీను, సొసైటీ డైరెక్టర్ సీనియర్ నాయకులు అడ్డగోడ ఐలయ్య, మర్యకట్ల రోశయ్య, ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్, సర్పంచ్ లు అదేర్ల స్రవంతి, ఆదినారాయణ, స్వప్న, కారేపల్లి సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, మండల పార్టీ ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, కో ఆప్షన్ ఎం డి హానీఫ్, యూత్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి, బాణోత్ కోటి నాయక్, మండల బిసి, మైనార్టీ సెల్, ఎస్టీ ల అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, షేక్ మజీద్ పాషా, గుగులోత్ రమేష్, మండల మీడియా కో ఆర్డినేటర్ భూక్య రాంకిషోర్ నాయక్, ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు తిప్పారపు నాగేంద్ర బాబు, గ్రామశాఖ అధ్యక్షులు నాగండ్ల సీతయ్య, బాణోత్ వీరన్న(చక్రం), వాంకుడొత్ కరణ్ సింగ్, జాల సాంబ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బాంధవుడు సీఎం కేసీఆర్

**పేదరికాన్ని రూపమాపడానికే దళితబంధు- ఎమ్మెల్యే రాములు నాయక్**

**దళితబంధు ద్వారా మంజూరైన హెూటల్ ప్రారంభం.**

**కారేపల్లి ఆగస్టు26 (విజయం న్యూస్):** ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన దళితులకు చేయూతనందించేందుకు సీఎం కేసీఆర్ దళిత బంధు పథకాన్ని తీసుకొచ్చారని ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం పేరేపల్లి గ్రామానికి చెందిన పప్పుల నిర్మలకు దళితబంధు పథకం ద్వారా మంజూరైన నూతన



హెూటల్ ను ప్రారంభించి, సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. అర్హులందరికి దళిత బంధు యూనిట్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాంబాబు అజ్మీర వీరన్నలు, వైరా నియోజవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ,ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, రైతుబంధు మండల కన్వీనర్ గుగులోత్ శ్రీను, సొసైటీ డైరెక్టర్ సీనియర్ నాయకులు అడ్డగోడ ఐలయ్య, ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్, సర్పంచ్ లు అదేర్ల స్రవంతి, ఆదినారాయణ, స్వప్న , కారేపల్లి సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడొత్



నరేష్, మండల పార్టీ ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, కో ఆప్షన్ ఎం డి హానీఫ్, యూత్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి, బాణోత్ కోటి నాయక్, మండల బిసి, మైనార్టీ సెల్, ఎస్టీ ల అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, షేక్ మజీద్ పాషా, గుగులోత్ రమేష్, మండల మీడియా కో ఆర్డినేటర్ భూక్య రాంకిషోర్ నాయక్, ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు తిప్పారపు నాగేంద్ర బాబు, గ్రామశాఖ అధ్యక్షులు నాగండ్ల సీతయ్య, బాణోత్ వీరన్న(చక్రం), వాంకుడొత్ కరణ్ సింగ్, జాల సాంబ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు
# పోలీసు అనుమతి తప్పనిసరి

బూర్గంపహాడ్, ఆగష్టు 26(విజయం న్యూస్): వినాయక చవితి సందర్భంగా మండలంలో వినాయక విగ్రహాలను ప్రతిష్టించేవారు తప్పనిసరిగా బూర్గంపహాడ్ పోలీస్ అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని ఇటీవల నూతనంగా బాధితులు చేపట్టిన ఎస్ఐ సంతోష్ శుక్రవారం ఓ ప్రకటనలు తెలియజేశారు. పోలీస్ అనుమతి కోసం ముఖ్యంగా వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించే ఆర్గనైజేషన్ పేరు, అధ్యక్షుని పేరు, ఫోన్ నెంబర్ మరియు కమిటీలోని సభ్యుల పేర్లు మరియు సెల్ నెంబర్లను తప్పనిసరిగా తెలియపరచవలె నని ఆయన తెలిపారు. అలాగే మైక్ పర్మిషన్, విద్యుత్ శాఖ నుండి విద్యుత్ అనుమతి తీసుకోవలెనని ఆయన పేర్కొన్నారు, గణేష్ నిమజ్జనం సందర్భంగా ఊరేగింపుకు వాహన పర్మిషన్ లను తప్పకుండా తీసుకోవలెనని ఆయన తెలిపారు



## చెక్కు అందజేత

ఏన్కూరు, ఆగస్ట్ 26(విజయం న్యూస్): మండల పరిధిలోని టిఎల్ పేట గ్రామంలో శుక్రవారం ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు ద్వారా వచ్చిన సీఎం



రిలీఫ్ ఫండ్ చెక్కును కాట్రాల గురవయ్యకు సర్పంచ్ బానోతు వీరభద్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నామా వెంకయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి

**- ఎస్సై సాయి కుమార్**



ఏన్కూరు, ఆగస్ట్ 26(విజయం న్యూస్): మండలంలోని ప్రజలు వినాయక చవితి వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై సాయి కుమార్ ఆకాంక్షించారు. మండలంలో కీలకమైన పందిళ్ళు మండపాలు ఏర్పాటు కోసం పోలీస్ స్టేషన్‌లో అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ తెలిపారు. ఈనెల 31న వినాయక చవితి పర్వదినం సందర్భంగా మండల పరిధిలో అన్ని గ్రామాల ప్రజలు వినాయక చవితి ఏర్పాటు చేసేవారు కమిటీ సభ్యులుగ ఏర్పడి స్థానిక పోలీస్ స్టేషన్లో అనుమతులు పొందాలని ఎస్ఐ సాయి కుమార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా విగ్రహాలు ఏర్పాటు దారులు అధికారులు నిర్దేశించిన నిబంధనల మేరకు నడుచుకొని వినాయక చవితి పండుగను జరుపుకోవాలని ఆయన సూచించారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే మండపాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విగ్రహ ప్రతిష్ట నాటినుండి ఎన్ని రోజుల పాటు పూజలు జరుపుతున్నారు. నిమజ్జనం కార్యక్రమం ఎప్పుడు. ఎక్కడ నిర్వహిస్తారో.వాటి పలు అంశాలు పోలీసులు వారికి తెలియజేయాలని ఎస్ ఐ కోరారు. మండల పరిధిలోని గ్రామాల ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా విగ్రహాలు ఏర్పాటు చేస్తే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఘనంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ జన్మదిన వేడుకలు

కారేపల్లి ఆగస్టు26 (విజయం న్యూస్): కారేపల్లి పోలీస్ స్టేషన్లో శుక్రవారం కారేపల్లి సిఐ అరిఫ్ అలీఖాన్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కారేపల్లి జామ్ ఏ మస్జీద్ నాయాబ్ సదర్, షాదిఖాన ఛైర్మెన్ షేక్ షఫీ, సింగరేణి మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు, యువనేత షేక్ మజీద్ పాషా (షేరు), షాదిఖాన డైరెక్టర్ షేక్ సద్దాం హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు షేక్ తాజుద్దీన్ పటేల్, NRI జావీద్ పాషా, సింగరేణి గ్రామ శాఖ మైనారిటీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అజ్మత్, తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.



## ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో
# యువత కీలకపాత్ర పోషించాలి

### టీఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు గొనెల నాని

బూర్గంపహాడ్, ఆగష్టు 26(విజయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం కేంద్రంలో స్థానిక మార్కెట్ యార్డ్ లో జరిగిన మండల యూత్ కమిటీ సమావేశంలో రాజకీయాల్లో,ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువకుల కీలకపాత్ర పోషించాలని టీఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల యువజన అధ్యక్షుడు గోనెల నాని అన్నారు. శుక్రవారం బూర్గంపహాడ్ కేంద్ర మార్కెట్ యార్డు లో జరిగిన మండల యూత్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.భవిష్యత్ రోజుల్లో రాజకీయాల్లో యువకులు అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రచారం చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పినపాక నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని అందరికి తెలిసేలా గ్రామాల్లో యువత భాధ్యత తీసుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలనన్నారు. ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులను కలుపుకొని రాజకీయాలు చేయాలన్నారు. టీఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేస్తే పదవులు వస్తాయన్నారు. టీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే రేగా కాంతారావు తోనే సాధ్యమన్నారు.ఈ సమావేశంలో జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత,సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు,టిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ గోపిరెడ్డి రమణారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్,నియోజకవర్గ స్టీరింగ్ కమిటీ సభ్యులు మేడం లక్ష్మీనారాయణ



రెడ్డి, నియోజకవర్గ యువత వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణచంద్ర రావు,మండల ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం, మండల యూత్ ప్రధాన కార్యదర్శి యడమకంటి సుధాకర్ రెడ్డి,రెడ్డిపాలెం టౌన్ ప్రెసిడెంట్ కాటం వెంకటరామిరెడ్డి,మొండెద్దుల వెంకటేశ్వర రెడ్డి,తెరాసా మండల నాయకులు తోకల సతీష్,గంగరాజు యాదవ్, సుధాకర్, మహేష్,నవీన్, సాయిరాం,ప్రసాద్ తో పాటు మండలంలోని ప్రతీ గ్రామం నుంచి యువత భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పునాదుల్లోనే పురిటి నొప్పులు...

- నిధులు లేక నిలిచిపోయిన రెండు పడకల ఇళ్ల నిర్మాణాలు...
- గుడిసెలోనే కాలం వెళ్లదీస్తున్న పేదలు..

చంద్రుగొండ ఆగస్టు 26 (విజయం న్యూస్): ఇల్లు పీకి పందిరి వేశారు... అన్న సామెత పెద్దలు చెప్పినట్లు ఎప్పుడో చిన్నతనంలో విన్నట్లు అనిపిస్తుంది.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా పేదోడి పరిస్థితి మాత్రం మారలేదు. రెక్కాడితే గాని డొక్కాడని



బ్రతుకులు ఏళ్ల ఏళ్లుగా శిథిలమవుతున్న గుడిసెలోనే కాలం వెళ్లదీస్తున్నారు. ఎప్పుడు కూలి పోతాయో తెలియదు. వాన వస్తే నీరు దరాలై పారుతుంది. గట్టిగా గాలి వస్తే పైకప్పు ఉంటుందో ఊడిపోతుంది తెలియదు. బిక్కుబిక్కుమంటూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని గడపాల్సిన పరిస్థితి. పేదవాడి సొంత ఇంటి నిర్మాణం కల కలగానే మిగులుతోంది. అదిగో డబుల్ బెడ్రూం ఇల్లు ఇదిగో శంకుస్థాపన అనడమే తప్ప ఆచరణలో అమలు కావడం లేదు. వర్షాలకు తడిసి అవి ఎప్పుడు కూలుతాయో అని భయాందోళనల మధ్య జీవనం సాగిస్తున్నారు. ప్రజాస్వామ్య పాలనలో ప్రజల కనీస అవసరాలు తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ఎన్నికలప్పుడు ఓట్ల కోసం ప్రజలకు అవిస్తాం.. ఇవిస్తాం అంటూ వాగ్దానాలు చేస్తున్న నేతలు.. అధికారంలోకి వచ్చాక వాగ్దానాలను గాలికి వదిలేస్తున్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా డబల్ బెడ్ రూమ్ పథకాన్ని తీసుకు వచ్చింది. కానీ ఈ పథకం ఏ మాత్రం ముందుకు సాగడం లేదు దీంతో ఏళ్లకేళ్లు గడుస్తున్న పేదవాడి సొంత ఇంటి కల మాత్రం అందని ద్రాక్షగానే మిగిలిపోతోంది.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్రూం ఇల్లు నిర్మాణంలో మండలంలో పునాదుల్లోనే పురిటినొప్పులు పడుతుంది. అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి ఇస్తానని సీఎం కేసీఆర్ హామీ క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదు. టెండర్ పొందిన గుత్తేదారు అత్యుత్సాహంతో పనులు మొదలు పెట్టిన పునాది స్థాయిలోనే బిల్లులు విడుదల చేయకపోవడంతో ఏడాది కాలం నుండి పనులు నిలిపివేశారు. భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) చంద్రుగొండ మండలం లో సత్యనారాయణ పురం గ్రామంలో నిర్మించతలపెట్టిన 20 డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లు పునాదికై పరిమితమయ్యాయి. సత్యనారాయణపురం గ్రామానికి 40 డబల్ బెడ్రూమ్ ఇళ్లు మంజూరు కాగా రూ. కోటి 80 లక్షల అంచనాలతో 40 డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు మంజూరు అయ్యాయి. టెండర్ పొందిన గుత్తేదారు మొదటి విడతగా 20 ఇళ్ల నిర్మాణాలను పునాది స్థాయిలో నిర్మించారు. వీటికి సంబంధించిన సుమారు 20 లక్షల వరకు బిల్లులు ఏడాది గడుస్తున్నా, చెల్లింపులు జరగలేదు. సంబంధిత ప్రభుత్వ అధికారులను అడగగా ప్రభుత్వం వద్ద నిధులు లేవని



అధికారులు చెప్పడంతో సదరు కాంట్రాక్టర్ అసహనానికి గురై పనులను నిలిపివేశారు. వడ్డీలపై తెచ్చి పెట్టుబడులు వెచ్చించ మని గుత్తేదారు వాపోతున్నారు. తిప్పనపల్లిలో గ్రామంలో నిర్మించిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా నిధుల విడుదలలో జాప్యంతో చివరి దశలోకి వచ్చి ఆగిపోవడం జరిగింది.

ఏజెన్సీ ప్రాంతం అంటే చాలు అటు పాలకులకు, ఇటు అధికారులకు చిన్న చూపే. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో.. సంక్షేమ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. అందుకు సాక్ష్యం మండలంలో ఆగిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లులె..

అసంపూర్తిగా ఇల్లు నిర్మాణాలు జరగడంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా మారుతున్నాయి.. నిర్మాణ దశలోనే ఆగిపోవడంతో మందు బాబులకు, పేకాటరాయుళ్లకు అడ్డాలుగా మారుతున్నాయి... సంబంధిత అధికారులు చొరవ తీసుకొని డబుల్ బెడ్ రూమ్ పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు నిర్మాణం పూర్తి చేసి ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.



## తపాల శాఖ ఆధ్వర్యంలో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు

**అశ్వాపురం, ఆగస్టు 26, (విజయం న్యూస్):** శుక్రవారం మండలంలోని మొండి కుంట బ్రాంచి పోస్ట్ ఆఫీస్ పరిధిలో ని మల్లెలమడుగు , మొండికుంట గ్రామపంచాయతీ పరిధిలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు ఉచితంగా తపాలా శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయాల యందు ఆధార్ నమోదు కార్యక్రమం నిర్వహించారు.క్యాంపును సర్పంచ్ మర్రి మల్లారెడ్డి హాజరై తపాలా శాఖ వారు అందించే ఆధార్ సేవలు, సుకన్య ఖాతా, పొదుపు పథకాలు , ఇన్సూరెన్స్ సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మొండికుంట ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్, తపాల శాఖ మణుగూరు ఇన్స్పెక్టర్ వి. సుచేందర్, ఇండియా పోస్టల్ పేమెంట్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ఎం జగదీష్,ఎం ఓ ఎంఎంఎస్ ప్రసాద్,బిపిఎంలు సిహెచ్ శ్రీనివాస్, కే జగన్,ఐ అరవింద్,ఎన్ శశిధర్,ఏ అనిల్ కుమార్,అంగన్వాడీ టీచర్లు హంసవేణి,లత, సుధ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వండి

### - ఉప సర్పంచ్ కార్యదర్శికి వినతిపత్రం

**చంద్రుగొండ ఆగస్టు 26 (విజయం న్యూస్):** ప్రస్తుత పెరిగిన నిత్యవసర సరుకుల ధరలతో బతుకుదెరువు భారంగా మారిందని. దీనిని దృష్టిలో పెట్టుకొని పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు మంజూరు చేయాలని. శుక్రవారం చంద్రుగొండ పంచాయతీ ఉపసర్పంచ్ దిబ్బెందుల బాబురావు, పంచాయతీ కార్యదర్శి కే ఉపేందర్ కు కార్మికులందరూ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎన్నో ఎళ్లుగా



పనిచేస్తున్నామని ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో ఇల్లు గడవడం కష్టంగా మారిందన్నారు. ప్రస్తుతం తమకు రూ 8500 వేతనాలు చెల్లిస్తున్నారని. దానిని రూ 10,000 రూపాయలకు పెంచాలని వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు హుస్సేన్, సత్యం నరసింహారావు, అమీనా బేగం, రాంబాబు, నాగయ్య, పాపయ్య, వెంకటమ్మ, రామారావు, లక్ష్మి, అశోక్, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టుకున్న పోలీసులు

### - పట్టుకున్న గోవులను పాల్వంచ గోశాలకు తరలింపు

**చంద్రుగొండ ఆగస్టు 26(విజయం న్యూస్):** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న సుమారు 50 గోవులను పోలీసు పట్టుకోని గోశాలకు తరలించిన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది.. సబ్ ఇన్స్ స్పెక్టర్ గొల్లపల్లి విజయలక్ష్మి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. శుక్రవారం



చంద్రుగొండ, జూలూరు పాడు, రహదారిలో బ్లూ కోర్టు పోలీసులు జూలూరుపాడు వెళుతుండగా బ్లూ కోర్టు పోలీసులను గమనించిన డిసిఎం డ్రైవర్ అతివేగంగా ఆపకుండా వెళ్ళటంతో అనుమానం వచ్చిన పోలీసులు వాహనాన్ని వెంబడించగా డీసీఎం రోడ్డు పక్కకు ఆపి పరారయ్యాడని ఆ వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 50 గోవులను ఉన్నట్లు గుర్తించాము. వెంటనే డ్రైవర్‌ని అదుపులో తీసుకొని వివరాలు సేకరించగా శ్రీకాకుళం నుంచి హైదరాబాదుకు తరలిస్తున్నట్టుగా తెలిపాడు. ఇదే విషయాన్ని ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో పట్టుకున్న గోవులను పాల్వంచ గోశాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. అలాగే డీసీఎం యజమానిపై డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.





# ఇంటింట తిరిగిన నగర మేయర్

- డ్రై డే..ఫ్రైడే కార్యక్రమంలో హాజరైన పూనకొల్లు నీరజ
- పరిసరాల పరిశుభ్రత మనందరి లక్ష్యంగా ఉండాలని సూచిన

**ఖమ్మం కార్పోరేషన్, ఆగస్టు 26(విజయంన్యూస్):** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోగల 26.వ డివిజన్ సుగ్గల వారి తోట నందు డ్రై డే- ఫ్రైడే కార్యక్రమాన్ని నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఇంటింటికి తిరుగుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా. వంటి వ్యాధుల బారిన పడకుండా చైతన్యవంతం చేస్తూ స్థానికులకు పలు సూచనలు చేశారు. పూల కుండీలలో పూల కుండి ప్లేట్లులో నీరు నిల్వ లేకుండా , కూలర్ లు , పాత సామాన్లు చూసుకోవాలని, నిల్వ ఉన్న నీటిలో లార్వా ను గుర్తించి అంతం చేయాలని, విష జ్వరాల బారిన పడకుండా మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అనంతరం ఆయుష్ ఆరోగ్య కరదీపిక ను విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ బుర్ర వెంకటేశ్వర్లు, వార్డు వెరిఫికేషన్ఆఫీసర్ రాజు, ఏఎన్ఎం ఏ.ఉమారాణి, ఆశా వర్కర్ రమణ ,అంగన్వాడీ టీచర్ ప్రమీల, ప్రసన్న కల్పన, ఆర్పీలు సరిత, రాణి .తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి అధికారి సమన్వయంతో పని చేస్తూ

# నియోజకవర్గానికి పేరు తేవాలి...మెచ్చా

### పలువురు అధికారులను సన్మానించిన ఎమ్మెల్యే

**అశ్వారావుపేట ఆగస్ట్ 26(విజయం న్యూస్):** ప్రతి అధికారి సమన్వయంతో పని చేస్తూ జిల్లాలోనే ,మండలానికి తద్వారా నియోజక వర్గానికి పేరు తేవాలని ఆకాంక్షించారు ఎమ్.ఎల్.ఎ మెచ్చా నాగేశ్వర రావు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం అశ్వారావుపేట గ్రామంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం



నందు ఉత్తమ అవార్డు గ్రహీత అధికారులను సన్మాన కార్యక్రమం లో ముఖ్యాతిధిగా పాల్గొని ప్రసంగించారు.నియోజక వర్గంలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు అందరూ ప్రజల కోసం నిత్యం కష్టపడుతున్నారని అయన ప్రశంసించారు. సమస్యలు తన దృష్టికి తీసుకొని రావాలని కోరారు.నియోజకవర్గం లోని అధికారులు అవార్డు పొందిన వారిని స్ఫూర్తిగా తీసుకొని క్రుషి చేయాలని పిలుపు నిచ్చారు.

అశ్వారావుపేట మండలంలోని ఎమ్.పి.డి.వో. విద్యాధర రావు, తహశీల్దారు చల్లా ప్రసాద్,సిడిపివో రోజారాణి, కానిస్టేబుల్ సంతోష్, ఫైర్ డిపార్ట్ మెంట్ కానిస్టేబుల్ నరేష్, సెరికల్చర్ డిపార్ట్మెంట్ రామయ్య, మైనార్టీ గురుకులం ప్రిన్సిపాల్ సంగీత,ఇ.జి.యస్ ఇ.సి నరేష్, లను శాలువా కప్పి సన్మానించారు. ఎంపీపీ మాట్లాడుతూమండలానికి వన్నె తెచ్చిన ప్రతి ఒక్క అధికారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే ఎంపీపీ సన్మానం చేసి మెమెంటో అందజేశారు. అలాగే స్థానిక హైస్కూల్ లో 10 వతరగతి చదివి 9.8 మార్కుల ఉత్తీర్ణత సాధించి ట్రిపుల్ ఐ.టి లో సీటు సాధించిన బి..భవాని ని అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ రావు నీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్.పి.టి.సి చిన్నంసెట్టి.వరలక్ష్మి,మండల టి.అర్.ఎస్పార్టి



అద్యక్షులు బండి పుల్లారావు, సర్పంచ్ లు, సెక్రెటరీ లు, ఎంపిటిసి లు, మండల అధికారులు, పార్టీ మండల నాయకులు,మోహన్ రెడ్డి, బీర్రం వేంకటేశ్వర రావు,ప్రకాష్,పట్టణ పార్టీ ప్రెసిడెంట్ సంపూర్ణ, టీడీపీ నేతలు కట్రం స్వామి దొర, నార్లపాటి శ్రీను,ఎమ్.ఎల్ పార్టీ ప్రభాకర్, వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ సుబ్బారావు, మండల అర్యవైశ్య ప్రెసిడెంట్ ఉమామహేశ్వర రావు, పట్టణ ఆర్యవైశ్య ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, జిల్లా ఆర్యవైశ్య మాజీ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, గోల్డ్ షాప్ యూనియన్ ప్రెసిడెంట్ నరసింహారావు, వాసవీ క్లబ్ జోన్ చైర్మన్ బోగవల్లి రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో భూ సర్వే చేసి రైతులకు న్యాయం చేయాలి

### “మాల మహానాడు అధ్యక్షుడు గుజ్జ రామకృష్ణ”

**తిరుమలాయపాలెం, ఆగస్టు 26 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో శుక్రవారం మాల మహానాడు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన సాధాబైనమా రైతులకు మంచితో పాటుగా చెడు కూడా చేసిందని మాల మహానాడు మండల అధ్యక్షుడు గుజ్జ రామకృష్ణ అన్నారు సమావేశంలో ఆయన మాట్లాడుతూ

తెల్ల కాగితాల పై వ్రాసుకున్న వ్యవసాయ భూమి క్రయ విక్రయాలను సాదాబైనమా రైతుల పేరున ఎక్కించి పట్టాధారు పాస్ పుస్తకాలు మంజూరు చేసే సమయంలో రెవెన్యూ అధికారులు చేతివాటం ప్రదర్శించడంతో భూమి నమోదులో హెచ్చుతగ్గులు ఏర్పడి రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు ఈ ప్రక్రియలో ఒకరి భూమి మరొకరి పేరున ఎక్కడంతో పాటు ఎక్కువ తక్కువగా నమోదు కావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు రైతులు ఎన్ని సార్లు అధికారులకు మొర పెట్టుకున్నా పట్టించుకోవడం లేదని, రెవెన్యూ



అధికారుల తప్పిందంతో రైతులు నానా కష్టాలు పడుతున్నారని తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం,రెవెన్యూ అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో భూ సర్వే చేసి రైతులకు న్యాయం చేయాలనీ కోరారు లేనియెడల పెద్ద ఎత్తున రైతులతో కలిసి ఉద్యమిస్తామన్నారు అనంతరం తహశీల్దారు డి.పుల్లయ్య కి వినతి పత్రం అందజేశారు కార్యక్రమంలో గుజ్జ కొండలు,వల్లపు అంజయ్య,చిట్టిమల్ల వీరభద్ర,సతీష్,అనపర్తి వెంకటేష్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రేస్ వాక్ పోటీల్లో కల్లూరు మండలం విద్యార్థికి వెండి పథకం

**కల్లూరు గ్రామీణం (విజయం న్యూస్):** కల్లూరు మండలం ఎర్ర బంజర గ్రామానికి చెందిన గుగులోత్ శ్రీనివాసరావు




కుమారుడు గుగులోత్ భాస్కర్ నాయక్ మెదక్‌లో ఈనెల 24,25 తేదీల్లో జరిగిన రాష్ట్ర జూనియర్ అథ్లె టిక్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో వెండి పథకం సాధించారు.భాస్కర్ నాయక్ పాల్వంచ సి.ఓ.ఈ.గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. 10,000 మీటర్ల రేస్ వాక్‌లో ద్వితీయ స్థానం నిలవడంతో.కోచ్ నాగేంద్ర, ఆర్.సి.ఓ.ప్రత్యూ ష,ఇంచార్జి డిసిఓ డాక్టర్ కే.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు అభినందించారు.




## గోదావరి ముంపు ప్రాంతాల ప్రజలకు ఖమ్మం బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వితరణ

### వితరణ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన ఎసిపి ఆంజనేయులు .

**ఖమ్మం, ఆగస్టు 26(విజయంన్యూస్):** గతనెలలో భద్రాచలం గోదావరి పరివాహక ప్రాంతాలలో వరద ముంపు నకు నష్టపోయిన ప్రాంతాలను బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు సందర్శించి మూడు గ్రామాల ప్రజలకు 8 లక్షలు విలువచేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తుంపాల కృష్ణమోహన్ మాట్లాడుతూ ఈ బృహత్తర కార్యక్రమానికి సహకరించిన బిల్డర్స్ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం బిల్డర్స్ అసోసియేషన్, సెక్రటరీ దోసపాటి ప్రవీణ్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, పోల్నాడి శ్రీనివాస రావు, తంగిళ్లపల్లి శ్రీనివాస్, అన్నవరపు నాగరామాచారి తదితరులు పాల్గొన్నారు.



## సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మదర్ తెరిసా 110వ జయంతి వేడుకలు

**తిరుమలాయపాలెం, ఆగస్టు 26 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామ పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మదర్ తెరిసా జన్మదిన వేడుకలు సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు భారతదేశంలోని మహిళలోకానికి ఆదర్శంగా నిలిచిన తల్లిగా పేరుపొందిన మదర్ తెరిసా 110 జన్మదిన వేడుకలను ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు గ్రామ దీపికలు సిబ్బంది ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి వశపొంగు వీరన్న మాట్లాడుతూ మదర్ తెరిసా సేవా రంగంలో నోబెల్ బహుమతి పొంది ప్రపంచంలోనే సేవా రంగంలో ఆదర్శంగా నిలిచిన మహిళ ఆమె సేవలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఉన్నటువంటి మహిళామూర్తులు సేవా దుక్పృదం అలవర్చుకోవాలని సాటివారిపట్ల ప్రేమ దయ కరుణ అనే పదాలను తీసుకొని ముందుకు నడిపిస్తూ ఈ సమాజంలో మదర్ తెరిసాను ఆదర్శంగా తీసుకొని అందరూ సేవ చేసే భాగ్యాన్ని అలవర్చుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో హెచ్ ఇ ఓ వందనం నరేష్, సుధాకర్, ఏఎన్ఎంలు, సెకండ్ ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామ దీపికలు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని మండపాలకు అనుమతి తప్పనిసరి : సి ఐ శ్రీనివాస్

**అశ్వాపురం, ఆగస్టు 26, (విజయం న్యూస్):** వినాయక చవితి సందర్భంగా అశ్వాపురం మండలంలో వినాయక విగ్రహాలను ప్రతిష్టించే కమిటీ వారు తప్పనిసరిగా పోలీస్ వారి అనుమతి తీసుకోవాలని సిఐ శ్రీనివాస్ అన్నారు. శు క్రవారం ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించే కమిటీ ఆర్గనైజేషన్ పేరు, అధ్యక్షుని పేరు, ఫోన్ నెంబర్ కమిటీలోని సభ్యుల పేర్లు సెల్ నెంబర్లను తప్పనిసరిగా పోలీస్ వారికి తెలియపరచ వలెను. మైక్ పర్మిషన్, మరియు విద్యుత్ శాఖ నుండి విద్యుత్ అనుమతి తీసుకోవలెను, ఊరేగింపుకు వాహన పర్మిషన్ లను తప్పకుండా తీసుకోవలెను అని అన్నారు.



## విభజన హామీలు... ఏమయ్యాయి?



(మొదటి పేజీ తరువాయి)
అభ్యంతరం వ్యక్తం చేశారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ అవసరం లేదని కేంద్ర రైల్వే శాఖ మంత్రి కార్యాలయం సమాచారం జరిగిన వ్యక్తికి సమాధానం ఇవ్వడం పట్ల నామ మండిపడ్డారు . కేంద్రం ఇప్పటికైనా తన వైఖర్ని మార్చుకుని , కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి , తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించాలని కోరారు . ఈ విషయమై ముఖ్యమంత్రి కేసీఆర్ , కేటీఆర్ తో పాటు తాను ఎన్నో మార్లు ప్రధానిని , కేంద్ర రైల్వే మంత్రులను కలసి విన్నవించడం జరిగిందని , పలు మార్లు లేఖలు కూడా రాసినా , పార్లమెంట్ లో కొట్లాడినా ఏర్పాటుకు చర్యలు తీసుకోలేదన్నారు . ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో విలువైన 150 ఎకరాల భూమిని సేకరించి రైల్వేకి ఇవ్వడం కూడా జరిగిందన్నారు. ఇప్పటికైనా కేంద్రం ఈ విషయంలో తన వైఖర్ని మార్చుకుని, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని, లేకపోతే తెలంగాణ ప్రజల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని నామ రైల్వే అధికారులకు స్పష్టం చేశారు. ఇదే విషయమై పార్లమెంట్ లో పెద్ద ఎత్తున కొట్లాడినా కేంద్రంలో స్పందన లేకపోయిందని అన్నారు . తెలంగాణ బిడ్డల ప్రయోజనాలను కాపాడడంలో కేంద్రంతో అమీ తుమీ తేల్చుకునేందుకు ఎంతదాకైనా వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని నామ స్పష్టం చేశారు. ప్రతి ఏడాది రైల్వే బడ్జెట్లో తెలంగాణకు కేటాయింపులు సరిగా ఉండడం లేదన్నారు . ఇందులో కూడా తీవ్ర వివక్షతే చూపిస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు . రాష్ట్రానికి సంబంధించి చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న కొత్త రైల్వే ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభించాలన్నారు. రాజ్యాంగ బద్ధంగా తెలంగాణకు దక్కాల్సిన రైల్వే ప్రాజెక్టుల విషయంలో కేంద్రం చేతులెత్తేయడం పట్ల నిరసన వ్యక్తం చేశారు . ఏళ్లు గడుస్తున్నా భద్రాచలం - కొవ్వూరు రైల్వే లైన్ కార్యరూపం దాల్చకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. కొత్త రైల్వే లైన్లు, నూతన డివిజన్ ఏర్పాటు , బుల్లెట్ రైలు, హై స్పీడ్ రైల్వే లైన్ తదితర రైల్వే ప్రాజెక్టుల విషయంలో కేంద్రం తెలంగాణకు మొండిచేయి చూపించిందని ధ్వజమెత్తారు. ప్రధాన రైల్వే మార్గాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని చూడడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు . కరోనా సమయంలో అపేసిన పలు ఎక్స్ ప్రెస్ రైళ్లు, ప్యాసింజర్ రైళ్లను తిరిగి



పునరుద్ధరించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని అన్నారు . తిరిగి వాటిని పునరుద్ధరించాలని అధికారులను కోరారు .లక్షలాదిగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా కేంద్రం యువత జీవితాలతో చెలగాటం ఆడుతుందని ధ్వజమెత్తారు.
పాలు, కూరగాయలు, పండ్లు తదితర నిత్యావసర వస్తువులతో రైళ్లలో ప్రయాణించే అర్హులైన చిరు వ్యాపారులు, పేదల కోసం మరిన్ని ఇజ్జత్ రైల్వే పాసులను అందజేయాలని నామ రైల్వే ఉన్నతాధికారులను కోరారు. గతంలో ఏవో కుంటి సాకులు చూపి, వాటిని ఎక్కువ సంఖ్యలో ఇవ్వకుండా నిరాకరించడాన్ని తప్పుబట్టారు. కొన్ని స్టేషన్లలో ఎక్స్ ప్రెస్ రైళ్లను కొద్దిసేపైనా ఆపాలన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం వంటి రైల్వే స్టేషన్లలో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. లిఫ్టులు, ఎస్కలేటర్లు, సీసీ టీవీలు, ప్లాట్ఫామ్, షెడ్లు, ఎలక్ట్రిక్ లైటింగ్, తదితర వసతుల కల్పనకు సత్వరమే చర్యలు తీసుకోవాలని నామ సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం అండర్ బ్రిడ్జి, ఖమ్మం రైల్వేస్టేషన్, ఇతర ఆర్వోబీలు, ఆర్యూబీలు, ఇతర సమస్యల గురించి నామ ఈ సందర్భంగా రైల్వే అధికారులు దృష్టికి తీసుకెళ్ళారు.

## అర్హులైన రైతులందరికీ ట్రాక్టర్ రుణాలు...

### ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు, విద్యార్థులకు అతి తక్కువ వడ్డీ రేటుతో రుణ సదుపాయం...

**చంద్రుగొండ ఆగస్టు 26(విజయం న్యూస్):** అర్హులైన రైతులకు ఉద్యోగస్తులకు వ్యాపారస్తులకు విద్యార్థులకు రుణ సదుపాయం కలదు. ఆంధ్రప్రదేశ్ వికాస్ బ్యాంక్ మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ.... చంద్రుగొండ మండల వ్యాప్తంగా అర్హులైన రైతులందరికీ ట్రాక్టర్ కొరకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని అదేవిధంగా ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు, గృహ,వాహన రుణాలు అతి తక్కువ వడ్డీతో(6.90%) గ్రామీణ వికాస్ బ్యాంక్ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులు విద్యా రుణాల కొరకు మా బ్యాంక్ ద్వారా అతి తక్కువ వడ్డీలతో విద్యా రుణాలు ఇస్తామని తెలిపారు. కావున రైతులు,ఉద్యోగస్తులు వ్యాపారస్తులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ త్రినాథ్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

